మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 16
పేజీలు : 4

శనివారం 02 ఆగస్టు, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## గొర్రెల పంపిణీలో రూ.వెయ్యి కోట్లపైనే

# అక్రమాలు



- మాజీ మంత్రి ఓఎస్డీ ఇంట్లో ఈడీ సోదాలు
- నిధులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాలకు వెళ్లినట్లు గుర్తింపు

**టీ మీడియా ,ఆగస్టు 1,హైదరాబాద్ బ్యూరో :**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన గొర్రెల పంపిణీలో రూ.వెయ్యి కోట్లపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్? (ఈడీ) గుర్తించింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అప్పటి ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో ఈడీ అధికారులు కేసు సంబంధించి సోదాలు నిర్వహిస్తున్నారు. 200కు పైగా బ్యాంకు అకౌంట్లకు చెందిన పాస్‌పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అవే బ్యాంకు ఖాతాలను బెట్టింగ్ అప్లికేషన్లలోనూ ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. ఈడీ సోదాల్లో 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు లభించాయి. నిజమైన లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాలకు వెళ్లాయన్న ఈడీ, గొర్రెల పంపిణీలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించింది.

### కుంభకోణంపై మొదటగా ఏసీబీ కేసు

గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో ఈడీ జులై 30వ తేదీనే హైదరాబాద్‌లో ఆరుచోట్ల సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు సుదీర్ఘంగా తనిఖీలు చేశారు. మొదటగా ఈ కుంభకోణంపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ మరో కేసు నమోదు చేసి విచారణ చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.1000 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఈడీ తాజాగా గుర్తించింది.2015లో అప్పటి టీఆర్?ఎస్? రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది అర్హులైనవారికి సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు రికార్డులలోని గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి కొందరు అధికారులు, దళారులు కుమ్మక్కై నిధులను దోచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ దళారుల ముఠా స్వాహా చేసింది. ఈ నిధులను బినామీ ఖాతాల్లోకి మళ్లించి అందరూ కలిసి వాటాలేసుకుని మరి పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ గొర్రెల పంపిణీ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు ఏసీబీ, ఈడీ సంస్థలు అనుమానిస్తున్నాయి.

### ఏకకాలంలో సోదాలు

గొర్రెల గోల్‌మాల్ వ్యవహారంపై ఈడీ ఒక్కసారిగా రంగంలోకి దిగడంతో ఉమ్మడి కరీంనగర్? జిల్లాలోని అక్రమార్కులకు గుండెల్లో గుబులు పట్టుకుంది. గొర్రెల పంపిణీలో రూ.కోట్ల అక్రమాలపై అప్పట్లోనే కేసుల నమోదు జరిగింది. నిధుల గోల్?మాల్? చేసిన అధికారుల సస్పెన్షన్లు కూడా జరిగాయి. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హైదరాబాద్‌లో ఏకకాలంలో సోదాలు చేయడం, అక్రమాలు ఎక్కువ జరిగిన జిల్లాలపై దృష్టి సారించనుండటంతో అందులో పాలుపంచుకున్న వారిలో కలవరం మొదలైంది.గత ప్రభుత్వ హయాంలో 2017 నుంచి యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున కరీంనగర్? జిల్లాలో 58,817 యూనిట్లు పంపిణీ చేశారు. దీంతో కొందరు వ్యాపారులు, అధికారులు కుమ్మక్కైన ఘటనలు అప్పట్లోనే చాలా వెలుగులోకి వచ్చాయి. విచారణలు జరిగినా కొందరు అధికారులపై చర్యలు తీసుకున్నా పోయిన ప్రభుత్వ సొమ్ము మాత్రం పూర్తిస్థాయిలో సర్కారు ఖజానాకు రాలేదు.కరీంనగర్? జమ్మికుంట మండలం కోరపల్లికి చెందిన 20 యూనిట్లు ఏకంగా పక్కదారి పట్టాయి. హుజూరాబాద్ నియోజకవర్గంలోనే పెద్దఎత్తున ఇవి జరిగాయి. 2018 మార్చి 13న ఇక్కడి గొర్రెలను లారీలో తీసుకెళ్తుండగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోలీసులు పట్టుకున్నారు. తొలి మూడు సంవత్సరాల పంపిణీపై జరిగిన అవకతవకలపై గతంలోనే కంప్ట్రోలర్? అండ్? ఆడిటర్ తప్పుబట్టింది.: బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో చేపట్టిన గొర్రెల పంపిణీలో రూ.వెయ్యి కోట్లపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్? (ఈడీ) గుర్తించింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అప్పటి ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో ఈడీ అధికారులు కేసు సంబంధించి సోదాలు నిర్వహిస్తున్నారు. 200కు పైగా బ్యాంకు అకౌంట్లకు చెందిన పాస్‌పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అవే బ్యాంకు ఖాతాలను బెట్టింగ్ అప్లికేషన్లలోనూ ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. ఈడీ

సోదాల్లో 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు లభించాయి. నిజమైన లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాలకు వెళ్లాయన్న ఈడీ, గొర్రెల పంపిణీలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించింది.కుంభకోణంపై మొదటగా ఏసీబీ కేసు : గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో ఈడీ జులై 30వ తేదీనే హైదరాబాద్‌లో ఆరుచోట్ల సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు సుదీర్ఘంగా తనిఖీలు చేశారు. మొదటగా ఈ కుంభకోణంపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ మరో కేసు నమోదు చేసి విచారణ చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.1000 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఈడీ తాజాగా గుర్తించింది.2015లో అప్పటి టీఆర్?ఎస్? రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది అర్హులైనవారికి సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు రికార్డులలోని గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి కొందరు అధికారులు, దళారులు కుమ్మక్కై నిధులను దోచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ దళారుల ముఠా స్వాహా చేసింది. ఈ నిధులను బినామీ ఖాతాల్లోకి మళ్లించి అందరూ కలిసి వాటాలేసుకుని మరి పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ గొర్రెల పంపిణీ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు ఏసీబీ, ఈడీ సంస్థలు అనుమానిస్తున్నాయి.ఏకకాలంలో సోదాలు : గొర్రెల గోల్‌మాల్ వ్యవహారంపై ఈడీ ఒక్కసారిగా రంగంలోకి దిగడంతో ఉమ్మడి కరీంనగర్? జిల్లాలోని అక్రమార్కులకు గుండెల్లో గుబులు పట్టుకుంది. గొర్రెల పంపిణీలో రూ.కోట్ల అక్రమాలపై అప్పట్లోనే కేసుల నమోదు జరిగింది. నిధుల గోల్‌మాల్ చేసిన అధికారుల సస్పెన్షన్లు కూడా జరిగాయి. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హైదరాబాద్‌లో ఏకకాలంలో సోదాలు చేయడం, అక్రమాలు ఎక్కువ జరిగిన జిల్లాలపై దృష్టి సారించనుండటంతో అందులో పాలుపంచుకున్న వారిలో కలవరం మొదలైంది.గత ప్రభుత్వ హయాంలో 2017 నుంచి యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున కరీంనగర్? జిల్లాలో 58,817 యూనిట్లు పంపిణీ చేశారు. దీంతో కొందరు వ్యాపారులు, అధికారులు కుమ్మక్కైన ఘటనలు అప్పట్లోనే చాలా వెలుగులోకి వచ్చాయి. విచారణలు జరిగినా కొందరు అధికారులపై చర్యలు తీసుకున్నా పోయిన ప్రభుత్వ సొమ్ము మాత్రం పూర్తిస్థాయిలో సర్కారు ఖజానాకు రాలేదు.కరీంనగర్? జమ్మికుంట మండలం కోరపల్లికి చెందిన 20 యూనిట్లు ఏకంగా పక్కదారి పట్టాయి. హుజూరాబాద్ నియోజకవర్గంలోనే పెద్దఎత్తున ఇవి జరిగాయి. 2018 మార్చి 13న ఇక్కడి గొర్రెలను లారీలో తీసుకెళ్తుండగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోలీసులు పట్టుకున్నారు. తొలి మూడు సంవత్సరాల పంపిణీపై జరిగిన అవకతవకలపై గతంలోనే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ తప్పుబట్టింది.

గొ ్రె ల
పంపిణీ



## రేవంత్‌కు చేరిన కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్

### పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు కమిటీ

**టీ మీడియా ,ఆగస్టు 1,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ఎప్పుడూ హాట్ టాపికే. ఈ ప్రాజెక్టులో ఎంతో అవినీతి జరిగిందని.. ఎన్నో కోట్లు చేతులు మారాయని గతంలో కాంగ్రెస్, బీజేపీలు ఆరోపించాయి. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజీ కుంగడం విమర్శలకు తావివ్వడంతో పాటు ప్రాజెక్టుపై అనుమానాలు రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాళ్వేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించింది. దాంతో పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేపట్టింది. ఎట్టకేలకు విచారణకు పూర్తవడంతో నివేదిక ప్రభుత్వానికి చేరింది. గురువారం నివేదిక నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు కమిషన్ అందజేసింది ఈ నివేదిక సీఎం రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో అధికారులు సీఎంకు నివేదికను అందజేశారు.ఈ క్రమంలో నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. కమిటీ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర కేబినెట్‌కు సమర్పించనుంది. మరోవైపు మంత్రులు, సీఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి.. డీపీఆర్ మొదలు.. మేడిగడ్డ కుంగడం వరకు ఎప్పుడు ఏం జరిగింది..? ఎవరు బాధ్యులు అనే విషయాలను కమిషన్ నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. ఈ క్రమంలో నివేదికపై ఏ విధంగా ముందుకెళ్లాలన్నదానిపై సీఎం రేవంత్ చర్చించారు.దాదాపు 16 నెలల పాటు కమిషన్ విచారణ జరిపింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ సహా మొత్తం 119 మందిని కమిషన్ విచారించింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కేబినెట్ మీటింగ్ మినిట్స్‌ను ప్రభుత్వం నుంచి తెప్పించుకుని మరీ పరిశీలించింది. ప్రధానంగా మూడు అంశాలను కమిషన్ నివేదికలో ప్రస్తావించింది. డిజైన్‌లో మార్పులు, నిర్మాణ లోపాలు, ఆర్థికపరమైన అంశాలపై నివేదిక సమర్పించింది. హైలెవల్ కమిటీ అనుమతి లేకుండా బడ్జెట్ రిలీజ్ చేసినట్లు నివేదికలో ప్రస్తావించారు. ఐఏఎస్‌లు, ఇంజినీర్ల మధ్య సమన్వయం లోపం.. క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా నాటి ప్రభుత్వ పెద్దల సంప్రదింపులు జరపడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేదని కమిషన్ స్పష్టం చేసింది. అధికారుల తప్పిదాలపై లీగల్ అంశాలతో ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసింది.

టీ

## బిహార్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- సవరణకు సెప్టెంబర్ 1వరకు గడువు

**టీ మీడియా ,ఆగస్టు 1,ఢిల్లీ బ్యూరో :**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితాను ఎలక్షన్ కమిషన్? (ఈసీ) విడుదల చేసింది. ఈ జాబితాలో సవరణలకు సెప్టెంబర్? 1 వరకు గడువు విధించింది. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హుల పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయవచ్చని తెలిపింది. ముసాయిదా జాబితాను గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నెల పాటు సాగిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (%ూ×=%) పూర్తవటంతో ఈసీ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది.




**ఎస్ఐఆర్**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం, ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం తాజాగా ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అయితే ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ ఈసీ వెబ్‌సైట్‌లో ఓటర్లు తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాధారణ ఓటర్లు కూడా ఈ జాబితాను చూడవచ్చని ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది.ఎస్?ఐఆర్? మొదలుకాక ముందు బిహార్‌లో 7.93 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. అయితే ప్రస్తుతం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో ఇంకా తెలియరాలేదు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా, కీలక విషయాలు బయటపడ్డాయి. బిహార్?లో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని తెలిసింది. రాష్ట్రంలో ఏకంగా 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఎలక్షన్ కమిషన్? తెలిపింది. మరో 7 లక్షల మంది ఓటర్లు 2 చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తెలిసింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా ఖండించాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. అంతేకాదు దీనిపై సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

**ఆగస్టు 12, 13 తేదీల్లో విచారణ**

ఎస్ఐఆర్?ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకోవడానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్యా బాగ్చిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కాలపరిమితిని నిర్ణయించింది. ఈ అంశంపై విచారణ ఆగస్టు 12, 13 తేదీలలో జరుగుతుందని పేర్కొంది. ఈసీ చనిపోయారని చెబుతున్నా, బతికే ఉన్నారని అంటున్న 15 మందిని కోర్టుకు తీసుకురావాలని పిటిషనర్లను కోరింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ప్రశాంత్ భూషణ్?లు న్యాయస్థానం ఎదుట వాదనలు వినిపించారు. ఈసీ తరఫున రాకేశ్ ద్వివేది వాదించారు.

ఆగస్టు 1న ఈసీ విడుదల చేయనున్న ముసాయిదా జాబితా నుంచి భారీగా తొలగింపులు జరిగితే, ప్రజలు వారి కీలకమైన ఓటు హక్కును కోల్పోతారని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టుకు తెలియజేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో 65 లక్షల మంది ప్రజలు మరణించారని లేదా శాశ్వతంగా వేరే చోటికి వెళ్లిపోయారని ఈసీ ఒక ప్రకటన విడుదల చేసిందని తెలిపారు. ఒకవేళ ఈ వ్యక్తులు ఎస్ఐఆర్ జాబితాలో చేరడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**ఈసీకి రాజ్యాంగ అధికారం ఉంది**

ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బాగ్చి ఈసీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఉందని, అది చట్టం ప్రకారం పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. "బిహార్?లోని ఎస్ఐఆర్?లో ఏదైనా తప్పు జరిగితే, మీరు కోర్టు దృష్టికి తీసుకురండి. మేం మీ వాదన వింటాం. 65 లక్షల మంది ఓటర్లు ముసాయిదా జాబితాలో ఉండరని మీ ఆందోళన. ఇప్పుడు ఈసీఐ ఓటర్ల జాబితాలో దిద్దుబాటు కోరుతోంది. మేం న్యాయపరమైన అధికారంగా ప్రక్రియను సమీక్షిస్తున్నాం. భారీగా ఓట్లు తొలిగిస్తే మేం వెంటనే జోక్యం చేసుకుంటాం. ఈసీ చనిపోయిందని చెబుతున్నా, మీరు బతికి ఉన్నారని అంటున్న 15 మందిని మీరు కోర్టుకు తీసుకురండి." అని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు.

## తల్లి పేరుతో మొక్క నాటిన మంత్రి

**మీడియా, ఆగస్టు 1, మక్తల్ :**

కన్నతల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తాను. మక్తల్ మండలంలోని సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత చెట్లు లేనిదే జీవరాశి ఉండదు. చెట్ల వల్లనే మనకు శుద్ధమైన ఆక్సిజన్ లభిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని కాపాడాలి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా సంగంబండ లో ప్రారంభించిన కన్నతల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమంను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈరోజు నేను కూడా మా తల్లి శ్రీమతి రాములమ్మ గారి పేరుతో మొక్కను నాటుతున్నాను. మీరు కూడా మీ తల్లుల పేరుతో మొక్కలు నాటి వాటిని రక్షించాలి అని విద్యార్థులకు సూచించారు.అలాగే, సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు ఈవిధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీఆర్‌డీవో, ఎంపీడీవో, ఏపీఓ, ఈసీలు, తహసీల్దార్లు, పంచాయితీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో క్షుద్ర పూజలు

### పోలీసులు కస్టడీకి డాక్టర్ నమ్రత




4లో...

# సీఎం రేవంత్ రెడ్డి వాక్యలు బాధాకారం

## డిజిటల్ మీడియా ఎతిక్స్ కోడ్ పై వైఖరి స్పష్టం చేయాలి

**ఇండిపెంటెంట్ జర్నలిస్ట్**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టు అనే వారి గురించి శుక్రవారం హైద్రాబాద్ లోని ఎస్ వి కే లో జరిగిన కార్యక్రమం లో చేసిన వాఖ్యలు భాదాకారం అని ఇండి పెండెంట్ జర్నలిస్ట్ శనగపాటి మురళీ కృష్ణ అన్నారు. సమాజానికి నాలగవ స్థంభం జర్నలిజం అన్నది ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఫలానా వారినే జర్నలిస్టు అని అంటారు అని గుర్తించే ప్రయత్నం పాలకులు చేయక పోవడం ఎల్లో జర్నలిజం పెరిగడానికి కారణం అయిందన్నారు. 36 ఏళ్ల నుండి నిబద్దత తో వృత్తినిర్వహిస్తున్న నేను డిజిట ల్ మీడియా ఎత్తిక్స్ కోడ్ 2021 ప్రకారం డీజిటల్ మీడియా సంస్థ నిర్వహిస్తున్న నని, నేను నా ససంస్థ లో ఉన్న వారు జర్నలిస్టు లు అవునా కాదా, కాకపోతే ఏవిధంగా, ఎందుకు కాదని బదులియాలన్నారు. కేంద్ర ప్రభుత్వ డిజిటల్ మీడియా ఎతిక్స్ కోడ్ 2021 పై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని జర్నలిజం ముసుగు లో మధ్యవర్తిత్వం చేసే వారిపై అన్ని స్థాయిల్లో ఎందుకు చర్యలకు ఉపాక్రమించటం లేదో వివరణ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వ కాలం లో అక్రమ పద్ధతుల్లో పొందిన కార్డులు ఎందుకు రద్దు చేయటం లేదో స్పష్టం చేయాలన్నారు. ఫ్రంట్ కి అనుమతి పొంది పిడి ఎఫ్ లు ఈ పేపర్ నడుపుతున్న వారికీ ఎన్ ప్యానల్ పేరుతో ఆ మీడియా కార్డు ఉన్న అక్రమార్కులకు అగ్ర తాంబూలం గత ప్రభుత్వము లాగా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. మెయిన్ స్ట్రీమ్ అని ఎందుకు అంటున్నారు.? కేంద్ర ప్రభుత్వ పి ఆర్ జి ఐ చట్టంలో కూడా అనేక లోపాలు ఉన్నాయని దాని పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు, అక్రమార్కులు, కార్పొరేట్ శక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనం కోసం సోషల్ మీడియా, డిజిటల్ మీడియా లాంటి వాటిని వేదిక చేసుకొని జర్నలిజం ముసుగు దారులు ను తయారు చేస్తున్న సంగతి సీఎం రేవంత్ కి తెలియని విషయం కాదా అని ప్రశ్నించారు. అటువంటి ఆరాచక వాదులు ను ముందు ప్రభుత్వం కట్టడి చెయటం ద్వారా మీరు చెప్పే నకిలీలకు అడ్డుకట్ట వేయవచ్చున్నారు. వరుసలు గురించి మాట్లాడారు వృత్తి పట్ల నిబద్దత, విషయ పరిజ్ఞనం ఉన్న వారు ఎ వరుస లో ఉన్న సమాచార సెకరణ చేయవచ్చు అన్నారు. ఆ రెండు లేని కొంత మంది మీరు చేప్పే సీనియర్లుగా చలామణి అవుతున్నారన్నారు. మీడియా/ జర్నలిస్టు ప్రక్షాళన అనేది చేయాలి అనుకొంటే అది పి ఏం ఓ, సీఎం ఓ లోని పీఆర్వో విభాగం నుండీ వయా ప్రెస్ అకాడమీలు, కేంద్ర,రాష్ట్ర, జిల్లా అక్రిడిషన్ కమిటీ లు నుండి ప్రారంభం కావాలన్నారు. చదువు గురించి చెప్పారు. ఈ చదువు చదివిన వారు మాత్రమే జర్నలిస్ట్ కు అర్హత అనేది నిబంధన లేదు. ఇప్పుడు పెట్టండి. శిక్షణ గురించి మీరు చెప్పే,మీరు గుర్తించిన మెయిన్ స్ట్రీమ్ మీడియా సంస్థలు లో ఎన్నింటికి జర్నలిజం స్కూల్/కాలేజీ లు ఉన్నాయి. వారు సూచించిన మీరు విలేరులు గ గుర్తిస్తు జారిచేసిన అక్రీడేషన్ కార్డు లు పొందిన వారు ఎ జర్నలిజం స్కూల్/కాలేజీ లో చదివారు చెప్పమని అడగండి. మీరు ఎస్ వికె హాజరు అయిన మీడియా సంస్థ పేరున జారీ అయిన అక్రీడేషన్ కార్డు లు లిస్టు పై విచారణ చేయండి వాస్తవాలు తెలుస్తాయి. ఆదే కార్యక్రమం లో ముందు వరుస లో కూర్చున్న, అక్రి డెషన్ పొందిన, మీ మాటలకు చప్పట్లు కొట్టిన,నవ్వు కొన్న వారిని నేను అడుగుతున్న మీకు మీరు ఆత్మ విమర్శ చేసు కోవాలన్నారు .సీఎం చెప్పిన ఎ కోవకు చెందిన జర్నలిస్టు లు మీరు స్పష్టం చేయాలని ఎవరు నువ్వు కొంటే మాకెంటి అంటారో తెలపాలన్నారు. డిజిటల్ మీడియా లో నకిలి సర్క లేషన్ వివరాలు కు,బిల్లులు కు ఆస్కారం లేదన్నారు. కనీసం తమ జి ఎస్టీ నెంబర్ పొందపరచలేని మీడియా సంస్థ పేరు చెప్పుకొనే మీకు డిజిటల్ మీడియా సత్తా తెలియక పోతే తెలుసుకొవాల్లన్నారు. సీఎం గారు దయచేసి అన్ని రకాల మీడియాని, అన్నిరకాల జర్నలిస్టులను ఒకే జట్టుగా కట్ట కండి

**ఇట్లు**
**శనగపాటి మురళీ కృష్ణ**
**ఇండి పెండెంట్ జర్నలిస్ట్**
**టి మీడియా (డిజిటల్)కుటుంబం**

## అంకితభావంతో పనిచేసి వృత్తికే వన్నె తెచ్చిన శంకర్ గౌడ్

- **శేషజీవితం కాదు విశేషమైన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేయాలి**
- **సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**




**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :** కళా సాహితీ వేదిక అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పలుస.శంకర్ గౌడ్ పదవీ విరమణ వీడ్కోలు సభ వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ నందు ఉపాధ్యాయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పత్రికా ప్రతినిధులతో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి,మాజీ ఎమ్మెల్యే రావుల.చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పలుస.శైలజా శంకర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి బైరోజు.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శంకర్ గౌడ్ తన అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చినారు అని రిటైర్మెంట్ తర్వాత తన శేషజీవితాన్ని కాదు తన అనుభవంతో సమాజ సేవకు విశేషమైన జీవితాన్ని ఉపయోగించాలని సూచించారు. శంకర్ గౌడ్ రిటైర్మెంట్ గురువారం జరిగింది. శుక్రవారం తన పుట్టినరోజు కావడం యాదృచ్ఛికం అయినా సమాజములో శంకర్ గౌడ్ నూతన పాత్ర పోషించటానికి నాంది కావాలని ఆకాంక్షించారు. సాహితీ కళావేదిక ప్రారంభించి ఎందరో కళాకారులను,సంస్కృతి సాంప్రదాయాలను సమాజానికి తెలియజేసినారని వారి మున్ముందు చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని మరోసారి వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరాలంటే గురువుల బోధన,ఆశీర్వాదం ముఖ్యమని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తించిన శంకర్ గౌడ్ ధన్యజీవి అని కొనియాడారు. శంకర్ గౌడ్ వృతి ఉపాధ్యాయుడు అయిన ప్రవృతి రీత్యా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవలు చేశారని వారు స్థాపించిన కళా సాహితీ వేదిక భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమైంది అని అన్నారు. వనపర్తి సంస్థానం విద్యకు,సాగునీరు,తాగు నీరుకు పాలకులు పెట్టింది పేరని అటువంటి మన వనపర్తిని పాలకులు ఎవరైనా బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని సూచించారు.

ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వామను గౌడ్,వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,నందిమల్ల. అశోక్, ఉపాధ్యాయులు రవిప్రసాద్, కంటే.ఆంజనేయులు, వరప్రసాద్,జన జ్వాల. రాధాకృష్ణ, రాజారాం ప్రకాష్,షేక్. జహంగీర్, బండారు.కృష్ణ, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, ఆవుల.రమేష్,యుగంధర్ రెడ్డి,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

- **జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్**



**టీ మీడియా,ఆగస్టు 1, మహబూబాబాద్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11 వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలబాలికలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖలు అవి పోలీసులు,బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 02 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది . ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని ఇందులో తెలంగాణ నుంచి 23 మంది బాలురు మరియు ముగ్గురు బాలికలు, ఇతర రాష్ట్రాల నుంచి 13 మంది బాలురు ఒక్క బాలిక ఉన్నారు . ఇతర రాష్ట్రాల నుంచి వెస్ట్ బెంగాల్ ఒకరు, మధ్యప్రదేశ్ ఇద్దరు, రాజస్థాన్ ఐదుగురు, ఛత్తీస్గఢ్ ఇద్దరు, బీహార్ ఇద్దరూ, మహారాష్ట్ర ఇద్దరు ఈ 40 మందిలో 7 గురిని వారి(6బాలురు 1 బాలిక) తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది మిగతా (30 బాలురు ,3రు బాలికలు ) వారిని షెల్టర్ హోమ్స్ కు పంపడం జరిగింది . జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్ అభినందించారు.

## స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలుపు దిశగా బీజేపీ



**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో ఐదో వార్డు హరిజనవాడ కాలనీలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లతో 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను అవమానపరిచి, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వంట మనిషిని నిలబెట్టి ఓడించిన ఘనత కాంగ్రెస్. ప్రభుత్వం దళితుల వ్యతిరేక పార్టీ 2023లో ఇచ్చిన కాంగ్రెస్ దళితులకు ఇచ్చిన మేనిఫెస్టోలో అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు కుటుంబానికి ఇస్తానని మోసం చేశారు. ఎస్సీలకు మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి నిధులు ఇస్తానని మోసం చేశారు. దళితులకు ప్రతి సంవత్సరానికి కార్పొరేషన్ కింద 750 కోట్లు నిధులు విడుదల చేశానని బోగస్ మాటలు నమ్మ బలికారు. ప్రభుత్వం సంబంధించిన భూములు ఎస్సీలు పోడు భూములను పట్ట భూములు యాజమాన్యంగా చేస్తారని నమ్మ బలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధువు పేరుతో, ప్రజల నుంచి ఓట్లు వేసుకుని టిఆర్ఎస్ నాయకులు మఖ్యపెట్టారు. 11 ఏళ్ల పాలలో మోడీ దళిత రాష్ట్రపతిని రామ్నాథ్ కోవింద్ చేసిన ఘనత బిజెపి పార్టీ. బిజెపి కేంద్ర ప్రభుత్వంలో ఎస్సీలకు కేంద్ర క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించడం జరిగింది. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం, భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషితో ఏబిసిడి వర్గీకరణ బిజెపి సాధ్యం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి ప్రజలు ఆదరిస్తే ఇంకా ఎన్నో సంక్షేమస్ పథకాలతో ప్రజలకు అందుతాయి. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలుపు దిశగా ముందుకు వెలుతూ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బిజెపి అధికార ప్రతినిధి బాబురావు, గజరాజుల తిరుమలేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు,చాయ్ పత్తా గోపి, దళిత మోర్చా నాయకులు కుమార్, ద్యారపోగు సుబ్రహ్మణ్యం, నారాయణ, బిజెపి ప్రధాన కార్యదర్శి సుగురాములు, అరవింద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పవన్, అంజి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు రాజు, చందు, శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికారి**




**టీ మీడియా,ఆగస్టు 1, మహబూబాబాద్:** 2025-26 సంవత్సరముకు గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట్) లో ఒకటవ తరగతి ప్రవేశాల కోసం మహబూబాబాద్ జిల్లా లో ఆసక్తి గల యస్.సి విద్యార్థులు దరఖాస్తులు తీసుకోని 08వ తేది వరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి మహబూబాబాద్ కార్యాలయం నందు సమర్పించవలెనని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి ఎం.నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తు ఫారములను పరిశీలించి అందులో అసంపూర్ణంగా ఉన్న దరఖాస్తు ఫారము తిరస్కరించబడునని, ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారు రూపాయలు 1,50,000/- పట్టణ ప్రాంతాలవారు రూపాయలు 2,00,000/- కలిగి ఉండవలెనని యస్.సి విద్యార్థిని/విద్యార్థులకు జనన తేది 01-06-2018 నుండి 31-05-2019 మధ్య జన్మించి ఉండవలెనని అన్నారు. కులం, ఆదాయం, నివాసం,జనన ధ్రువికరుణ పత్రం, మరియు తెల్ల రేషన్ కార్డ్, ఆదార్ కార్డ్, పాస్ ఫోటో లతో దరఖాస్తు చేయాలి. (డ్రా లో సీట్ వచ్చిన విద్యార్థికి స్కూల్ నందు హాస్టల్ వసతి కల్పించబడదు). దరఖాస్తు ఫారములు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి మహబూబాబాద్ కార్యాలయం నందు కార్యాలయ పని వేళలో లభించునని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు.

## మహాలక్ష్మితో ఎంతో ఉపయోగం

- **ఎమ్మెల్యే రేవూరి**



**టీ మీడియా,ఆగస్టు 1, వరంగల్ బ్యూరో :** పరకాల ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి, స్వయాన బస్ నడిపిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం పరకాల పట్టణ ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయానా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని,2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాం ట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుకేంద్రాలు, డెయిరీ యూనిట్, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతోమహిళా సంఘాలు బస్ లు కొనుగోలు ద్వారా ఆర్థికంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు. ప్రజా రవాణాకు సంబంధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. త్వరలో పరకాల డిపోకు మరిన్ని బస్ లు రాబోతున్నాయని,పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని,ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ డెలివరీ స్టోర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**టిమీడియా ఆగస్టు1,హైదరాబాద్:** నగరంలో ప్రముఖ ఆన్‌లైన్ డెలివరీ స్టోర్లపై ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జెప్టో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఇన్స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ వంటి డెలివరీ కంపెనీలకు చెందిన 27 స్టోర్లలో తనిఖీలు నిర్వహించి అనేక లోపాలను గుర్తించారు. జీహెచ్ఎంసీకి వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా అధికారులు ఈ తనిఖీలను చేపట్టారు. ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ చేసే వినియోగదారులకు నాసిరకం లేదా కాలం చెల్లిన ఉత్పత్తులు పంపుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై స్పందించిన ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు 36 శాంపిల్లను సేకరించి, పరీక్షల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపారు.

**హైజీన్ పరిస్థితులు దారుణం** తనిఖీల్లో ఎక్కువగా స్టోర్స్ లో ఈగలు, దోమలు తిరుగు తుండటం, వంటగదులు, నిల్వ ప్రాంతాల్లో పరిశుభ్రత లేకపోవడం అంతేకాకుండా, స్టోర్స్ లో పనిచేస్తున్న వ్యక్తులు కూడా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ పరీక్షల ఫలితాల ఆధారంగా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. నియమాలు పాటించని స్టోర్లపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తామన్నారు.కాగా, ఇటీవల కాలంలో ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సేవలపై వినియోగదారుల్లో నిరాశ పెరుగుతుంది. నాణ్యత, హైజీన్ లోపాలు ఉండటంపై అధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## యువతకు స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి



**టీ మీడియా,ఆగస్టు 1,వనపర్తి బ్యూరో :** యువతను రాజకీయాల్లో ప్రోత్సహించి వచ్చే స్థానిక సర్పంచ్, జెడ్పిటిసి,ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో యువతకు అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు ఇచ్చి వారిని గెలిపించుకోవాలి. యువతను రాజకీయ ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం, వారిని రాజకీయాల్లో చేరేలా ప్రోత్సహించడం. వారి ఆలోచనలు, అభిప్రాయాలు విని, వారి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం ముఖ్యం. యువత కొత్త ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం చైతన్యం తెస్తారు. ఇది రాజకీయాల్లో కొత్త మార్పులకు దారి తీస్తుంది. యువత రాజకీయాల్లో పాల్గొంటే వారి అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలు రూపొందించడానికి అవకాశం ఉంటుంది ఇది గ్రామ, మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదం చేస్తుంది. యువత రాజకీయాల్లో పాల్గొంటే పాలకులు మరింత జవాబుదారీగా ఉంటారు. ఎందుకంటే యువత వారి చర్యలను గమనించి విమర్శించే అవకాశం ఉంటుంది. యువత రాజకీయాల్లో పాల్గొంటే, ప్రజాస్వామ్యం మరింత బలంగా మారుతుంది. కళాశాలల్లో రాజకీయాలు, ప్రజాస్వామ్యం గురించి అవగాహన కల్పించాలి. యువజన సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా, యువత తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఒక వేదికను ఏర్పాటు చేయవచ్చు. రాజకీయ నాయకులు యువతతో సంభాషించి, వారి ఆందోళనలను వినాలి వారిని రాజకీయాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. రాజకీయాల్లో పాల్గొనడం వల్ల యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ప్రజాస్వామ్యం మరింత బలంగా మారుతుంది. వారి భవిష్యత్తును సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కాబట్టి, యువతను రాజకీయాల్లో ప్రోత్సహించడం చాలా అవసరం.

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

- **మంచి మనసున్న సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి**



**టి మీడియా,ఆగస్టు 1,ముదిగొండ :** మండలం వలభిలో పేదకుటుంబానికి చెందిన దరిపల్లి పుల్లయ్య, జానకీ కుమార్తె అనుషా ఎంసెట్ లో 40కె ర్యాంక్ తో ఏఐయంల్ బిటెక్ మొదటి సంవత్సరం చదివేందుకు ఆశక్తి ఉన్నా ఆర్థికమగా ఇబ్బంది పడుతున్న అనుషా కు చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ముదిగొండ సొసైటీ కార్యాలయంలో రూ.22 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో చదువుకోసం తుపాకుల యలగొండ స్వామి ఆర్థిక సహాయం అందజేయడంతో బాగోద్వగాని కి గురైె విద్యార్థిని అనుషా, తల్లి జానికి తమకి రుణపడి ఉంటామని చైర్మన్ తుపాకుల యలగొండ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వరల్డ్ స్కార్ఫ్ డే దినోత్సవం

**టీమీడియా,ఆగస్టు1,గోదావరిఖని :** భారత్ స్కౌట్స్ %ఉ% గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో శుక్రవారం "వరల్డ్ స్కార్ఫ్ డే" దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సెయింట్ పాల్స్ హై స్కూల్ నందు స్కౌట్స్%ఉ%గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ సెరెమెని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్య క్రమమునకు ముఖ్య అతిథిగా ముప్పిడి రవీందర్ రెడ్డి పర్సనల్ మేనేజర్ ఆర్జీ.1హాజరు అయి,కార్యక్రమంలో భాగంగా స్కౌట్స్,గైడ్స్ లకు స్కార్ఫులు ధరింప చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్ ఫాదర్ షిబిన్ మ్యాథోస్ జాన్,హెడ్ మిస్ట్రెస్ వాణి,గైడ్ కెప్టెన్ కే.లక్ష్మి కుమారి,స్కౌట్ మాస్టర్ డి.కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు కొత్తగూడెం నుండి డోకు వి. వెంకటస్వామి,అసోసి పి. సాయి నిరంజన్,స్థానిక సీనియర్ రోవర్ లీడర్లు కే.బుచ్చయ్య, దేవేందర్,గట్టు మల్లు,రామ్ చందర్,రాజయ్య,జి.కుమార్,సతీష్,ఎస్.జ్యోతి,నీలిమ పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

- **డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి**




**టీ మీడియా,ఆగస్టు 1,గోదావరిఖని :** దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రై డే కార్యక్రమ నిర్వహణ తీరును సంజయ్ గాంధీ నగర్ లో ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానికులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. నిలువ ఉన్న మంచి నీళ్లలో కూడా దోమల లార్వా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, గోళాల్లో,పాత టైర్లలో, కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మురుగు నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. గాంధీనగర్ సింగరేణి పాటశాల సమీపంలో ఉన్న మరుగు దొడ్డి ఆవరణను మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రం చేశారు. అనంతరం లక్ష్మీ పురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,మున్సిపల్,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జీడీకే,ఓసిపి 5 లో..124 శాతం బొగ్గు ఉత్పత్తి

- **ఆర్జీవన్ జి.ఎం లలిత్ కుమార్**




**టీ మీడియా,ఆగస్టు 1,గోదావరిఖని :** ఆర్జీవన్ ఏరియా జీడీకే 1,3 లో బొగ్గు ఉత్పత్తి 17000 గాను 13262 జీడీకే 2%ఉ%2ఏ 21000 గాను..12432 ఉత్పత్తి ఉత్పత్తి జీడీకే 11 ఇంక్లైన్ లో..72900 గాను,47448 ఉత్పత్తి భూగర్భ గనుల్లో 110900 గాను,73142 ఉత్పత్తి సాధించగా జీడికే ఓసీపీ 5 లో 210000 గాను..260783 ఉత్పత్తి చేసి50783 టన్నుల అధిక బొగ్గు ఉత్పత్తి చేసి,124 శాతం సాధించారు. ఆర్జీవన్ ఏరియా మొత్తం బొగ్గు ఉత్పత్తి అండర్ గ్రౌండ్ మైన్స్ ఓపెన్ కాస్ట్ గనులలో 320900 గాను,333925 సాధించి,13025 అధిక బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉంది. 124 శాతం సాధించిన,జీడికే ఓసిపి 5 అధికారులను సూపర్వైజర్లను, ఉద్యోగులను జి.ఎం అభినందించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎడిఎంహెచ్ఓ



**టి మీడియా, ఆగస్టు 1,పినపాక ప్రతినిధి:** అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అన్ని ఇండికేటర్లలో నూరు శాతం అచీవ్ మెంట్ సాధించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా,డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ఆశాల సహాయంతో ప్రతి రోజు రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి గ్రామంలో నిర్వహించాలని తెలిపారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని ఆస్పత్రి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ సంకీర్తన, డాక్టర్ శివ కుమార్, పాయం శ్రీను , హెచ్ ఇ ఓ లింగా నాయక్,మరియు కేంద్రవైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూబా ప్రజలకు అండగా నిలుద్దాం

- **వేల్పుల కుమారస్వామి**



**టీ మీడియా,ఆగస్టు 1,గోదావరిఖని :** సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ అనుబంధ రామగుండం కార్పొరేషన్ ఏరియా ప్లంబర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ...గత 60 ఏండ్లుగా అమెరికా దేశం క్యూబా పై అనేక రకాల ఆంక్షలు విధించింది. క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో క్యూబా ప్రజలకు అండగా నిలబడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ అనుబంధ యూనియన్లలో ఆగస్టు 1 నుండి 10 వరకు సంఘీభావ నిధి వసూలు చేయాలని పిలుపు నిచ్చింది. అందులో భాగంగా ఈరోజు సీఐటీయూ అనుబంధ రామగుండం కార్పొరేషన్ ఏరియా ప్లంబర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు కరపత్రాలు విడుదల చేసి చేసి నిధి వసూళ్ల చేయడం జరిగింది. అనంతరం యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష,కార్యదర్శులు సరిగొమ్ముల మధు,పంగా అంజయ్య, కోశాధికారిగా అన్నం కుమార్ ఉపాధ్యక్షులుగా తోట రాజబాబు,బద్రి శంకర్, సహాయ కార్యదర్శులుగా మేరుగు రమేష్,మద్దెల కొమురయ్య,ప్రచార కార్యదర్శి గా డి.ప్రకాష్, కమిటీ సభ్యులుగ మొత్తం 11 మందితో కమిటీ ఎన్నికైంది. కాగా ఈ సమావేశంలో 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

## సభకు ఏర్పాట్లు మెరుగుపరచాలి



**టి మీడియా, ఆగస్టు 1,పినపాక ప్రతినిధి:** ఈ నెల 20న నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సభ వేదిక వద్ద సౌకర్యాలు మెరుగుపరచాలని జిఎం దుర్గం రామచందర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం సభ వేదిక ప్రాంతంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభ ఏర్పాటుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బి.శ్రీనివాస చారి , డిజీఎం.పర్సనల్ సలగల రమేష్, ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్ , డిజీఎం. సివిల్ జి.శివ ప్రసాద్, ప్రవీణ్ , ఎన్విరాన్మెంట్ అధికారి జె.శ్రీనివాస్ , ఎస్ ఇ శోభన్ , సురేష్ (ఐటి ) ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతం

- రెడ్డి రాజ్ కుమార్ విజయం



**టీ మీడియా,ఆగస్టు 1, గోదావరిఖని :**
రామగుండం కార్పొరేషన్ ఏరియా టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం స్థానిక ఇందిరానగర్ లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్ష పదవికి మాత్రమే జరిగిన ఈ ఎన్నికల్లో ఎండి.జాఫర్,రెడ్డి రాజ్ కుమార్ లు పోటీ పడగా రెడ్డి రాజ్ కుమార్ విజయం సాధించారు.మొత్తం ఓటర్లు 168 మంది ఉండగా 154 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెడ్డి రాజ్ కుమార్ కు 89 ఓట్లు,ఎండి జాఫర్ కు 62 ఓట్లు పోలవ్వగా 3 ఓట్లు చెల్లుబాటు కాలేదు.27 ఓట్లతో ఎండి జాఫర్ పై రెడ్డి రాజకుమార్ విజయం సాధించారు.ఎన్నికలకు ప్రధాన పరిశీలకులుగా సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాజమౌళి,ఎన్నికల పర్యవేక్షకులుగా జర్నలిస్టులు దార మధు, పోతుల జాన్,భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్,ఎన్నికల నిర్వహణ ప్రధాన కో-ఆర్డినేటర్ గా మాతంగి శివరాజ్ వ్యవహరించారు.ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు సీనియర్ మెకానికులు మాట్లాడుతూ...ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, మెకానిక్ ల సంక్షేమం, సమస్యల పరిష్కారం, తదితర అంశాల విషయంలో గెలుపు, ఓటముల ప్రమేయం లేకుండా అందరూ ఐక్యమత్యంగా సోదర భావంతో అసోసియేషన్ ను ముందుకు నడిపించాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
ఈ ఎన్నికల కార్యక్రమంలో గోదావరిఖని పట్టణం సీనియర్ మెకానిక్ గణేష్,మంచిర్యాల పట్టణ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,పలువురు సీనియర్ మెకానికులు హాజరై అసోసియేషన్ నిర్వహణ పట్ల వారికి దిశా, నిర్దేశం చేశారు.ఎన్నికల్లో గెలుపొందిన రెడ్డి రాజ్ కుమార్ మాట్లాడుతూ... అసోసియేషన్ అసోసియేషన్ సభ్యుల అభ్యున్నతి,సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తనకు ఓట్లేసి గెలిపించిన వారికి, ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెడ్డి రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల్లో విజయం సాధించిన రెడ్డి రాజ్ కుమార్ ను అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**
ఎస్టిఎఫ్ఐ(అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల ఫెడరేషన్)జెండాను శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఆర్.రామన్ గౌడు ఎగర వేశారు. ఈనెల 6న కలకత్తాలో జరిగే ఎస్టిఎఫ్ఐ తొమ్మిదవ వార్షిక సమావేశాలు విజయవంతం కావాలని కోరుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గోడపత్రికను విడుదల చేశారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్,డి. కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కులను కాపాడాలని, వీరి హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేకవిధానాలను వారు ఎండ గట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుకి కే. జ్యోతి, జిల్లా కార్యదర్శి ఎండి.హమీద్, వెంకటయ్య, మల్లికార్జున్, యం.శరత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రానికి శుక్రవారం శుభ కార్యానికి విచ్చేసిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు జాతీయ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకమైన నేషనల్ ప్రొఫెషనల్ కాంగ్రెస్ విభాగం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ విభాగంలో జాతీయ ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ హెడ్ గా ఉన్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, ఎండి బాబా, జనంపేట నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్, కురుమూర్తి , శశిధర్ రెడ్డి, తిప్పాయిపల్లి నవీన్ గౌడ్, భరత్, విజయ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, పి అనిల్, ఆరీఫ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డికి సన్మానం



**టీ మీడియా ,ఆగస్టు 1 ,పెబ్బేరు :**
పట్టణ కేంద్రానికి శుభకార్యానికి విచ్చేసిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు జాతీయ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకమైన నేషనల్ ప్రొఫెషనల్ కాంగ్రెస్ విభాగం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ విభాగంలో జాతీయ ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ హెడ్ గా ఉన్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిలేలు ఆదిత్య రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఎండి బాబా జనపెట నాగరాజు ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్ కురుమూర్తి శశిధర్ రెడ్డి, తిప్పాయిపల్లి నవీన్ గౌడ్ భరత్ విజయ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాజు నాయక్ పి అనిల్, ఆరీఫ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు%-.

## బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ కాశీకి ధన్యవాదాలు



**టీ.మీడియా,ఆగస్టు1,చింతూరు:**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో పలు వార్తాపత్రికల్లో అమాయక ఆదివాసులను మోసం చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఫోర్ జి కాంట్రాక్టర్లలి వార్తకు స్పందించిన చింతూరు డివిజన్ బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ యర్రం కాశి కి అలాగే బిఎస్ఎన్ఎల్ పై అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్న చింతూరు డివిజన్ ఆదివాసి జెఏసి చైర్మన్ జల్లి నరేష్. బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ కాశి మాట్లాడుతూ ఇదివరకు టవర్ ప్రాజెక్ట్ చేసిన వాళ్లు అందుబాటులో ఉన్న వాళ్లని పెట్టుకున్నారు అంతేకానీ ఉద్దేశించి ఎవరిని పెట్టుకోలేదు అని మా దృష్టికి వచ్చింది అని. అలాగే రాజమండ్రి క్లస్టర్ లీడ్ తోట వేణుమాధవ్ , స్టేట్ లీడ్ సాంబశివరావు , సహాయం తోటి ఇప్పుడున్న కేర్ టెకర్స్ అందరినీ మార్చి సంబంధిత గిరిజనులకే కేర్ టేకర్ పనిని ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ వార్తతో గిరిజనులు వ్యక్తం తెలియజేశారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ



**టీ మీడియా ,ఆగస్టు 1పెబ్బేరు :**
అందరిని ఆప్యాయంగా పలకరించే మృదుస్వభావి, వారితో ఆడిపాడిన స్నేహితుడు . మధు మొదటి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ నగర్ లో గురుకుల ప్రవేశ పరీక్ష కు సన్నద్ధం అవుతున్న 25 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు , పెన్సిల్, రబ్బర్ షార్పనర్ లు పంపిణీ చేసి గొప్ప మనసు చాటుకున్న ప్రాణ స్నేహితుడు మందాపురం అంజి మధు మిత్రబృందం లోకేష్, బాలు, రాంచందర్, అశోక్, వెంకటేష్, సురేష్, లక్ష్మణ్, ఆనంద్, శివ, సాయినాథ్, క్రాంతి, భాను, సిద్దు, లోకేశ్ సునీల్ కుమార్, రాజశేఖర్ లు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు, మిత్ర బృందం కీ. శే. మధు గారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించి తమకు విలువైన కానుకలు అందజేసిన మందాపురం అంజిగారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బేసి రెడ్డిని సన్మానించినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి




**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ జెన్కో ఏడిగా విద్యుత్ శాఖలోఉద్యోగం చేస్తూ శుక్రవారం పదవి విరమణ పొందిన పి.బేసిరెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది.చిన్నా రెడ్డి మాట్లాడుతూ బేసిరెడ్డి విద్యుత్ శాఖలో ఎక్కడ కూడా అవినీతికి తావు ఇవ్వకుండా నిజాయితీగా పని చేశారని అన్నారు.చక్కటి సమాజం నిర్మాణం కోసం ఏర్పాటు చేసే వేదికలలో మంచి వక్త గా అందర్నీ ఆకట్టుకునే వారని అన్నారు.రాష్ట్ర విద్యుత్ శాఖ లో బేసి రెడ్డి క్రమశిక్షణతో , స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందిరని అన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు. బేసి రెడ్డి భావి జీవితం సుఖ శాంతులతో , ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది.కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# భూ వివాదమై పత్తి పంట ధ్వంసం

- నిందితుడికి దేహశుద్ధిచేసిన గ్రామస్తులు



**టీ మీడియా,ఆగస్టు01, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలంలో గోవింద్‌తండాలో భూమి వివాదమై పత్తిపంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం గోవింద్‌తండా కు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ లు వరసకు సోదరులు 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాలలో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్ కు అమ్మినాడు. దానికి సంబంధించి సాదాబైనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డ్యాకుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరటంతో భద్రు తాను గతంలో 2 ఎకరాలు కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్‌ను ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్‌తో తాను కొనుగోలు చేసిన ఎకరంతో పాటు భద్రు కు చెందిన ఎకరం భూమి ని కూడా తన పేరుపై పట్టాచేయించుకొని రైతు బంధు పొందుతున్నాడు. గ్రామంలో ఎవరితోను సఖ్యతగా ఉండని భద్రు ఆ ఊరి నుండి పక్కగ్రామం చీమలవారిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో బర్మావత్ భద్రు సాగుచేస్తున్న భూమి పై హక్కు తనకే ఉందని ఎవరులేని సమయంలో గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి పరారైనాడు. బాధితుడు బర్మావత్ భద్రు పిర్యాదు మేరకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపిలు ధ్వంసం చేసిన పంటను పరిశీలించారు. నిందితుడైన రాందాస్ తనపై గ్రామస్తులు దాడి చేస్తారనే భయంతో పోలీసు స్టేషన్ లో తలదాచుకున్నాడు. దీనిపై అగ్రహం చెందిన గ్రామస్తులు పోలీసు స్టేషన్ కు చేరుకొని భద్రును బయటకు రప్పించి దాడికి ప్రయత్నించగా సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపీలు అడ్డుకొని గ్రామస్తుల ను హెచ్చరించి పంపించి వేసారు. దీనికి సంబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి

- ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి
- 2014 రేషన్ కార్డుల పంపిణీ

**టీ మీడియా, ఆగస్టు 1, పెబ్బేరు :**
వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండలం మున్సిపాలిటీకి సంబంధించి శుక్రవారం 2014 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. పెబ్బేరు మండల కేంద్రం లో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 2014 మంది లబ్ధిదారులకు వనపర్తి వనపర్తిశాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూగత 10 సంవత్సరాల గులాబి నేతల పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే గారు విమర్శించారునేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యేతెలిపారు ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారుదాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులువిశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి అక్కిశ్రీనివాస్ గౌడ్ గారు గంధం రాజశేఖర్, వెంకట్ రాములు యాదవ్,రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్ దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్,యాపార్ల రాం రెడ్డి, రమణ, సత్యరెడ్డి, రాములు యాదవ్, షకీల్, వేణు,లక్ష్మన్ వార్డ్ ఇంచార్జి లు మాజీ సర్పంచులు తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి



**టీ.మీడియా,ఆగస్టు1,చింతూరు:**
రాష్ట్ర ముఖ్యమంత్రి 2024 ఎన్నికల సందర్భంగా ఆదివాసీలకు ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ను ఎన్నికల హామీని అమలు చేయాలని ముందస్తు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు మండల వ్యాప్తంగా ఎర్రంపేట, మల్లె తోట, మధు గురు, లక్కవరం, గ్రామాలలో ముందస్తు ప్రపంచ ఆదివాసి దినోత్సవం జెండా ఆవిష్కరణలు చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా సీసం సురేష్, మండల నాయకులు కారం నాగేష్, మడకం చిన్నయ్య, కారం సుబ్బారావు, మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి ప్రజానీకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులను అమలు చేయకుండా నిర్లక్ష్యం వాయిస్తున్నాయని స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు పూర్తి అవుతున్నాయని నేటికీ అభివృద్ధికి దూరంగానే ఆదివాసీలు జీవిస్తున్నారని రహదారులు లేక డోలిమాతలతో ప్రాణాలను విడిస్తున్నారని రాజ్యాంగబద్ధంగా ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఆదివాసీలకు 100% కల్పించాలని రాజ్యాంగం లోనే ఉందని అమలు చేయటానికి పాలకులకు నిర్లక్ష్య ఫలితంగానే జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసిందని అన్నారు. ఆగస్టు 9న ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కూనవరం కేంద్రంలో కోయ్ తోర్ పండుం దక్కడ్ కూనవరం ఆదివాసి సంస్కృతిలో భాగమైన రేలాట,డోలు,కొమ్ము డోలు, అందె అట, ఆదివాసి ఆటపాటలు ఉంటాయని ఈ కార్యక్రమంలో ప్రజానీకం పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో, ధర్మల్ వీరభద్రం, ధర్మల మల్లయ్య, మడకం సీతమ్మ, కారం కొండయ్య, పాండు నాగార్జున, రాజయ్య, కారం మనోజ్, కోసం వీరయ్య, మీడియం సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**టీ.మీడియా,ఆగస్టు1,చింతూరు :**
గ్రామపంచాయతీ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతూరు మండలంలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీ కార్మికులకు పనిచేస్తున్నటువంటి కార్మికులకి నాలుగు నెలలు (ఏప్రిల్.మే.జూన్.జూలై.) పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి. గ్రామపంచాయతీ కార్మికులకి. యూనిఫామ్స్. గ్లౌజులు. మాస్కులు. ఇవ్వాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాలుగు నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడం. చాలా దుర్మార్గం. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల్ని ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియూ నాయకులు చింత రాంబాబు. గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన

- రక్షణ గోడ లేక అసాంఘిక పనులు



**టీ మీడియా, ఆగస్టు 01, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీద్కైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్ళు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్ధాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల తరగతి గదులు శిధిలావస్థలో ఉన్నాయని వాటిని పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల పక్షపాతి కాచం కృష్ణమూర్తి

- కారేపల్లిలో కాచం 19వర్ధంతి



**టీ మీడియా,ఆగస్టు01, సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరజీవి కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి శుక్రవారం కారేపల్లిలోని భాగం రామ నరసయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షపాతిగా జమీందారు, జాగిర్దారు, భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి ఎదురొడ్డి పోరాడారన్నారు. కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల అమలుకై శ్రామిక ప్రజలను కూడగట్టి ప్రజా పోరాటాలు నిర్వహించి కృష్ణమూర్తి గారి ఆశయ సాధన కు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు వజ్జా రామారావు, సిఐటియు కన్వీనర్ కే.నరేంద్ర, నాయకులు నాగేశ్వరరావు, కేలోత్ రవి, శనగ రాంబాబు, వీరయ్య ,శివ, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంను సన్మానించిన మహిళ సంఘాలు

- సమిష్టిగా మహిళాభివృద్ధికి కృషి చేద్దాం- ఏపీఎం



**టీ మీడియా,ఆగస్టు01, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లును ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. ఇప్పటి వరకు కారేపల్లి మండలానికి ఇంచార్జీ ఏపీఎంగా పని చేసిన పిడమర్తి వెంకటేశ్వర్లు ను రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు రావటంతో ఆయనను సన్మానించారు. ఈసందర్బంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా మహిళాభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామన్నారు. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు బీ.చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా, సొందు, గ్రామదీపికలు కుర్ర శ్రీను, భూక్యా రాంబాబు, మాలోత్ బాలు, నూకల సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను తరలిస్తున్న వారిని పట్టుకున్న హిందు వాహిని కార్యకర్తలు



**టీ మీడియా, ఆగస్టు 1, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల శివారులో అర్ధ రాత్రి సమయంలో 55 గోవులను అక్రమంగా కలైబారాలకు తరలిస్తుండగా హిందు వాహిని కార్యకర్తలకు అనుమానం వచ్చి ఆపగా కంటైనర్ ఆపకుండా అతివేగముగా నడుపుకుంటూ వెళ్తూ ఉంటే ఆ కంటనార్ని అడ్డగించి పోలీస్ వారికి సమాచారం ఇచ్చి ఆ గోవులను పిన్నంచర్ల దగ్గర ఉన్న హర్ష ఆశ్రమం గోశాలలో వాటిని సురక్షితంగా చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని జిల్లా అధ్యక్షులు అరుణ్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు నంద జిల్లా సంపర్క్ అశోక్ నంద కొత్తకోట మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ రఘు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని వాటిని సురక్షితంగా చేర్చడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికురాలిగా మారిన తాజా మాజీ కార్పొరేటర్



**టీ మీడియా,ఆగస్టు 1,గోదావరిఖని :**
ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలం కావడంతో, తన డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 25వ.డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పరిశుద్ధ కార్మికురాలిగా మారి,ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు.25వ డివిజన్ లో చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు రాకపోవడంతో ప్రజలు పలుమార్లు నగునూరి సుమలత రాజు దృష్టికి తీసుకు రాగా ఆమె అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేకపోవడంతో, ఇక చేసేది ఏమీ లేక ఆమె స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్త సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గత నెల రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులు 25వ.డివిజన్ లో చెత్త సేకరణకు రాకపోవడంతో తానే పరిశుద్ధ కార్మికురాలిగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు.రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని,ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషన్లకు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. 25వ డివిజన్ లోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధోగతికి గురైందని,ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు,వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అధికార పార్టీకి చెందిన నేతల డివిజన్లకు మాత్రమే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు.అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పనిచేయడం ఇకనైనా మానాలని హితవు పలికారు.25వ డివిజన్ అభివృద్ధి,పారిశుధ్యం విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సుమలత హెచ్చరించారు.తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు చేపట్టిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుమలత ఇంటింటికి వచ్చి చెత్త సేకరణ చేస్తుండడంతో ప్రజలు ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం విశేషం.

## పౌరులకు మెరుగైన సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ



**టీ మీడియా,ఆగష్టు1, గోదావరిఖని :**
పౌరులకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ,వార్డు అధికారులకు సూచించారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ...పౌర సేవలకు ప్రప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.నగర పాలక సంస్థ నిర్వహణకు మూలమైన ఆస్తిపన్ను , ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ను లక్ష్యానికి అనుగుణంగా పెంచాలని అన్నారు. మొండి బకాయల వసూళ్లకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచి పని తీరు కనబరిస్తే పదిహేనవ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కూడా నగర పాలక సంస్థ కు మంజూరయ్యే అవకాశం వుందని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఆర్ ఓ ఆంజనేయులు,ఆర్ ఐ లు శంకర్ రావు,ఖాజా,వార్డు అధికారులు పాల్గొన్నారు.

